

కృష్ణానగర్‌లోని ఓ వీధిలో నిలిచిన వర్షపు నీరు


చింతలబస్తీ ప్రధాన రహదారిపై..


పంజాగుట్ట మోడల్ హౌస్ వద్ద విరిగిన చెట్టుకొమ్మ


బల్కంపేట ప్రధాన రహదారి మెహిఫిల్ రెస్టారెంట్ ఎదుట వర్షపు నీరు చేరడంతో నిలిచిపోయిన వాహనాలు

- రహదారులు జలమయం
- స్తంభించిన ట్రాఫిక్
- విరిగిపడ్డ చెట్ల కొమ్మలు
- పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

భారీ వర్షం

పంజాగుట్ట/ఖైరతాబాద్, మే 16(ఆంధ్రజ్యోతి): ఉరుములు, మెరుపులతో గురువారం సాయంత్రం ఒక్కసారిగా కురిసిన భారీ వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. ప్రధాన, అంతర్గత రహదారుల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కొన్ని ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో రెండు గంటల పాటు ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఖైరతాబాద్ చౌరస్తా, లేక్ వ్యూ గెస్ట్ హౌస్, రాజ్ భవన్ రహదారి, కేసీపీ చౌరస్తా, నిమ్స్, మోడల్ హౌస్, పంజాగుట్ట మెట్రో స్టేషన్ కింద, పంజాగుట్ట నుంచి బేగంపేట వెళ్లే మార్గం, ప్రజాభవన్, అమీర్‌పేట, వెస్ట్ శ్రీనివాస్ నగర్, తదితర ప్రాంతాల్లో వర్షం నీరు నిలిచిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. కార్యాలయాలు ముగిసే సమయంలో ఇంటికి వెళ్లడానికి ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు. పంజాగుట్ట మోడల్ హౌస్ సమీపంలో చెట్టుకొమ్మ విరిగి పడింది. కొద్దిలో ప్రమాదం తప్పింది. పోచమ్మ బస్తీ, వెంగళరావునగర్ కాలనీలో కొన్ని వీధులు, వెస్ట్ శ్రీనివాస నగర్ కాలనీ, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. ఖైరతాబాద్- పంజాగుట్ట- ఎర్రగడ్డ, ఎర్రగడ్డ - ఖైరతాబాద్ ప్రధాన రహదారిలో తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఖైరతాబాద్ గ్రంథాలయ చౌరస్తా సమీపంలోని ముద్రణాలయ కూడలి, మింట్ కాంపౌండ్ రహదారి, లక్డికాపూల్ లక్కీహోటల్ చౌరస్తా, వెంకటేశ్వర హోటల్ కూడలి, మారుతీనగర్, ఎంఎస్ మక్తా తదితతర ప్రాంతాల్లో అంతర్గత రహదార్లపై వర్షపు నీరు నిలిచిపోయింది. ఇళ్లల్లో నుంచి ప్రజలు బయటకు రాలేక పోయారు. ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో నగరంలో ఉష్ణోగ్రతలు తగ్గాయి. ఖైరతాబాద్‌లోని బీజేఆర్ నగర్, మారుతీనగర్, ఓల్డ్ సీఐబీ క్వార్టర్స్, శ్రీనివాస నగర్, ఎంఎస్ మక్తా తదితర బస్తీల్లో రోడ్లు నీట మునిగాయి.


హైటెక్ సిటీలో నిలిచిపోయిన వాహనాలు



ట్రాఫిక్‌కు అంతరాయం..

ఖైరతాబాద్ ప్రధాన రహదారిలో రైల్వేగేట్ చౌరస్తాలో ఇరువైపులా వర్షపు నీరు చేరడంతో వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. ఒకవైపు ఖైరతాబాద్ చౌరస్తా నుంచి అమీర్‌పేట వరకు, మరోవైపు లక్డికాపూల్ నుంచి మెహిదీపట్నం వరకు ట్రాఫిక్ జాం ఏర్పడింది. చెత్తను తొలగించడంతో 3 గంటల తర్వాత పరిస్థితి కొలిక్కి వచ్చింది.

అమీర్‌పేట: అమీర్‌పేటలో గురువారం మధ్యాహ్నం గంటపాటు కురిసిన భారీ వర్షానికి ప్రధాన రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో మైత్రివనం సత్యం టాకీస్ చౌరస్తా, ఎల్లమ్మ ఆలయం, 60 ఫీట్ల రోడ్డు, రిలయన్స్ స్మార్ట్, మెహిఫిల్ రెస్టారెంట్, బల్కంపేట పెట్రోల్ బంక్, బేగంపేట బైపాస్ రోడ్డు తదితర ప్రాంతాల్లో భారీగా వర్షం నీరు చేరడంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. మధ్యాహ్నం 3.25 నిమిషాలకు ఉరుములు మెరుపులతో ప్రారంభమైన వర్షం కొద్ది సేపటికే కుండపోతగా కురవడంతో జనజీవనం అతలాకుతలమైంది. కేవలం గంటపాటు కురిసిన వర్షానికి విద్యుత్ సరాఫర నిలిచిపోవడంతో డివిజన్ వాసులు ఉక్కిరి బిక్కిరి అయ్యారు. ఈఎస్‌ఐ క్వాటర్స్, వెంకటేశ్వర ఆలయం నుంచి బీకేగూడ వార్డు కార్యాలయం మీదుగా ఎల్లమ్మ ఆలయం పరిసరాల్లోకి చేరిన భారీ వరద నీటితో చిరు వ్యాపారులు తమ షాపులను మూసివేశారు. సనత్‌నగర్ కేఎల్ఎన్‌వై పార్క్ నుంచి జైభారతీ పాఠశాల మీదుగా 60 ఫీట్ల రోడ్డు నుంచి వచ్చిన వర్షం నీటితో బల్కంపేట రిలయన్స్ స్మార్ట్ స్టోర్, పెట్రోల్ బంక్ ప్రధాన రహదారిలో మోకాలు లోతు నీరు నిల్చిపోయి కార్లు, ద్విచక్ర వాహనాలు నీట మునిగాయి. దీంతో సుమారు అరగంటకుపైగా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కుండపోతగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఎస్ఆర్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు వాహనదారులను నిదానంగా పంపించారు. బల్కంపేట నుంచి బేగంపేట, బేగంపేట నుంచి బల్కంపేటకు వచ్చే బైపాస్ రహదారి ఆర్‌ఓబీ బ్రిడ్జిల కింద నీరు భారీగా చేరడంతో అరగంట పాటు ట్రాఫిక్ పోలీసులు రాకపోకలను నిలిపివేశారు. అమీర్‌పేట మైత్రీవనం ముందున్నమెట్రో పిల్లర్లు, ప్రధాన రహదారిపై నీరు నిలవడంతో ఎర్రగడ్డ వైపు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.


రిలయన్స్ స్మార్ట్ 60ఫీట్ల రోడ్డులో నిలిచిపోయిన వర్షపు నీరు

హైటెక్ సిటీలో...

మాదాపూర్: నగరంలో బుధవారం సాయంత్రం కురిసిన వర్షానికి మాదాపూర్ హైటెక్ సిటీ తదితర ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాలు, రహదారులు జలమయమయ్యాయి. ప్రధాన రహదారుల్లో మోకాలు లోతులో వర్షపు నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రోడ్డులో వర్షం నీరు పెద్ద ఎత్తున నిలవడంతో పాటు ఐటీ ఉద్యోగులు ఇళ్లకు వెళ్లే సమ యం కావడంతో గంటల తరబడి వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకున్నాయి.

యూసుఫ్‌గూడ: కృష్ణానగర్ వీధుల్లో భారీగా చేరిన వరదనీటి కారణంగా రాకపోకలకు అంతరాయం కల్గింది. నడుము లోతు వరద నీరు చేరి పాదచారులు, వాహనదారులు నానా అవస్థలు పడ్డారు. ద్విచక్రవాహనాలు వరదనీటిలో మునిగి కొంతదూరం కొట్టుకుపోయాయి.

ఇద్దరు సెల్‌ఫోన్ స్నాచర్ల అరెస్ట్

- 10గంటల్లోనే కేసును ఛేదించిన తుకారాంగేట్ పోలీసులు


విగ్నేష్ క్రాంతి

అడ్డగుట్ట, మే 16 (ఆంధ్రజ్యోతి): సెల్‌ఫోన్ స్నాచింగ్‌కు పాల్పడిన ఇద్దరు నిందితులను తుకారాంగేట్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మరో బాలుడిని జువెనైల్ హోంకు తరలించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అంబటి అంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ మారేడుపల్లి సెయింట్ జాన్స్ చర్చి సమీపంలో గురువారం ఉదయం ఓ వ్యక్తి బస్సు కోసం నిలబడి ఉండగా అతడి సెల్‌ఫోన్‌ను నంబరు ప్లేట్‌లేని యాక్టీవా బైకుపై వచ్చిన ముగ్గురు దుండగలు అపహరించుకుపోయారు. వెంటనే బాధితుడు తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితులుగా అడ్డగుట్ట శాస్త్రినగర్‌కు చెందిన నక్కల విగ్నేష్(21), క్రాంతి(21) మరో బాలుడు(17)ని గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో సెల్‌ఫోన్‌ను తామే అపహరించినట్లు వారు అంగీకరించారు. నిందితుల ఇద్దరిని అరెస్టు చేసి జైలుకు తరలించగా బాలుడిని జువెనైల్ హోంకు తరలించామని సీఐ తెలిపారు. 10గంటల వ్యవధిలో కేసును ఛేదించిన తుకారాంగేట్ క్రైమ్ కానిస్టేబుళ్లు రాకేశ్, నరేష్, సాయికుమార్, అశోక్‌ను సీఐ అభినందించారు.

పారిపోయిన పిల్లలు తల్లిదండ్రుల చెంతకు



- ఇంటి నుంచి పారిపోయి వచ్చిన 12 ఏళ్ల బాలుడిని సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాం నంబరు 1లో సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ ఎస్సై వెంకట్‌రెడ్డి, మహిళా కానిస్టేబుల్ జ్యోతి అదుపులోకి తీసుకున్నారు. బాలుడి తల్లిదండ్రులను ఆర్పీఎఫ్‌స్టేషన్‌కు రప్పించి ఐడీ డాక్యుమెంట్లు తీసుకున్న ఆర్పీఎఫ్ పోలీసులు వారికి బాలుడిని అప్పగించారు.



- ఇంటి నుంచి పారిపోయి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వచ్చిన 17 ఏళ్ల బాలికను సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ ఎస్సై వెంకట్ రెడ్డి, మహిళా కానిస్టేబుల్‌జ్యోతి అదుపులోకి తీసుకున్నారు. ఆర్పీఎఫ్ పోలీసులు తల్లిదండ్రులను పిలిపించి వారికి బాలికను అప్పగించారు

- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ (ఆంధ్రజ్యోతి)

బాయ్స్ స్పోర్ట్స్ కంపెనీలో అడ్మిషన్లు

- జూన్ 10 నుంచి 15 వరకు ర్యాలీ

అల్వాల్, మే 16 (ఆంధ్రజ్యోతి): బాయ్స్ స్పోర్ట్స్ కంపెనీ(బీఎస్‌సీ) మద్రాస్ రెజిమెంటల్ సెంటర్ స్పోర్ట్స్ అథ్లెటిక్స్ కేడెట్స్‌ను చేర్చుకునేందుకు జూన్ 10 నుంచి 15వ తేదీ వరకు మద్రాస్ రెజిమెంటల్ సెంటర్ వెల్లింగ్‌టన్(నీలగిరి)లో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు రక్షణశాఖ పౌరసంబంధాల అధికారి శివహరినాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్‌సీ అనేది స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఆర్మీ మధ్య జాయింట్ వెంచర్. భవిష్యత్‌లో నిర్వహించే అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పతకాలను గెలుచుకోవడానికి ర్యాలీలో ఎంపిక చేసిన కేడెట్స్‌ను తీర్చి దిద్దుతారు. క్రీడా విభాగంలో సెలక్షన్ ట్రయల్స్ ఫిజికల్ అండ్ టెక్నికల్ స్కిల్స్ టెస్టలను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కోచ్‌లు, బోర్డ్ ఆఫ్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. దరఖాస్తుదారుడి వయస్సు 8 నుంచి 14 సంవత్సరాల మధ్య ఉండాలి. (2010 జూన్ 9 నుంచి 2016 జూన్ 10)లోపు జన్మించిన వారై ఉండాలి. కనీసం 2వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ఎంపిక సమయంలో మెడికల్ ఆఫీసర్, స్పోర్ట్స్ మెడిసిన్ సెంటర్ ద్వారా మెడికల్ ఫిట్‌నెస్‌ను నిర్ధారిస్తారు. శరీరంలో ఏ భాగంలోనైనా శాశ్వత టాటూ ఉన్న అభ్యర్థులు ర్యాలీలో పాల్గొనడానికి అనర్హులు. అర్హత గల అభ్యర్థులు ది బ్లాక్ బ్రిడ్జ్, ది మద్రాస్ రెజిమెంటల్ సెంటర్, వెల్లింగ్‌టన్(నీలగిరి)లో 2024 జూన్ 10న ఉదయం 7నుంచి 12గంటల వరకు రిపోర్ట్ చేయవచ్చు. మరిన్ని వివరాల కోసం 8848545629, 9790808233లో సంప్రదించొచ్చు.

సోమాలియా బాలికకు అరుదైన సర్జరీ

- కడుపులో నుంచి 3.770 కిలోల కణితి తొలగింపు



వైద్య బృందంతో సోమాలియా బాలిక

రాంగోపాల్‌పేట్, మే 16(ఆంధ్రజ్యోతి): ఆఫ్రికాలోని సోమాలియా దేశానికి చెందిన 14 ఏళ్ల బాలికకు అరుదైన సర్జరీ చేసిన కిమ్స్ వైద్యులు ఆమె కడుపులోంచి 3.770 కిలోల కణితిని విజయవంతంగా తొలగించారు. సోమాలియాకు చెందిన 14 ఏళ్ల బాలిక తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతుండడం, ఆకలి లేకపోవడంతో ఆమెను తల్లిదండ్రులు ఇటీవల సికింద్రాబాద్‌లోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఆమెకు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి కుడివైపు మూత్రపిండానికి అతుక్కుని అక్కడి నుంచి ఉదర భాగం మొత్తం వ్యాపించి కణితి ఉన్నట్లు గుర్తించారు. యురాలజిస్టు అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో వైద్య బృందం శస్త్రచికిత్సను విజయవంతంగా చేశారు. కణితి మూత్రపిండానికి అతుక్కుని ఉండడం వల్ల కుడివైపు మూత్ర పిండాన్ని కూడా తొలగించినట్లు పిల్లల ల్యాప్రోస్కోపిక్ సర్జన్, యురాలజిస్టు ఎం.యోగనాగేందర్ వివరించారు. బాలికకు ఒకే మూత్రపిండం ఉన్నప్పటికీ ఆరోగ్యంగా ఉన్నదని ఆయన వివరించారు.

ఆర్టీసీక్రాస్‌రోడ్‌లో సినిమా థియేటర్లు ఓపెన్

చిక్కడపల్లి, మే 16 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లో సినిమా థియేటర్లు తెరిచే ఉంటాయని, ఏదో ఒక సినిమా నడిపిస్తామని తెలంగాణ ఫిలిం ఎగ్జిబిటర్ల సంఘం సభ్యుడు బాల్‌గోవింద్ రాజ్ తెలిపారు. సినిమాలు రాకపోవడం వల్ల సింగిల్ స్క్రీన్ థియేటర్లు కొన్ని రోజులు మూత పడే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. కొత్త సినిమాలు వస్తే మళ్లీ తెరుస్తారని తెలిపారు.

హ్యాండ్‌లూమ్ ఇండియా వస్త్ర ప్రదర్శనకు స్పందన


వస్త్ర ప్రదర్శనలో డిజైన్ వస్త్రాలను ప్రదర్శిస్తున్న మోడల్

యూసుఫ్‌గూడ, మే 16 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్ నెం.12లో బీఆర్ఎస్ భవన్ సమీపంలో ఉన్న కళంగ కల్చరల్ హాల్‌లో ఏర్పాటు చేసిన హ్యాండ్‌లూమ్ ఇండియా నేచురల్ ఫైబర్ సిల్క్ ప్రదర్శనకు విశేష స్పందన లభిస్తోంది. ఈనెల 14వతేదీ నుంచి 20వ తేదీ వరకు కొనసాగే ఈ ప్రదర్శన ఉదయం 11 నుంచి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. ఈ ప్రదర్శనలో దేశం నలుమూలల నుంచి వచ్చిన బనారసి, కాంచీపురం, బిహార్ టస్సర్, మట్కా సిల్క్, చత్తీష్‌ఘడ్ కోస, గుజరాత్ పటోలా, బంధిని, పశ్చిమ బెంగాల్ జైలు, బలుచారి, ఢాకయ్ జబ్దానీ, కాంతా, హ్యాండ్ పెయింటెడ్, ధర్మవరం, చందేరి, ఏరి, హ్యాండ్ బ్లాక్ ప్రింట్, హ్యాండ్ కలంకారి, డ్రెస్ మెటీరియల్స్ తదితర ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు.

పాత గొడవల నేపథ్యంలో ఒకరి ఇంటిపై దాడి

- బాధితుడు పవన్‌కల్యాణ్ ఇంట్లో సెక్యూరిటీ గార్డు

సరూర్‌నగర్, మే 16(ఆంధ్రజ్యోతి): పాత గొడవల నేపథ్యంలో కొందరు ఓ వ్యక్తి ఇంటిపై దాడి చేసి నానా రభస సృష్టించారు. ఇంట్లోని వస్తువులను చిందర వందర చేసి ఇంటి కిటికీల అద్దాలను ధ్వంసం చేశారు. బాధితుడు సినీ హీరో పవన్‌కల్యాణ్ ఇంటికి సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటన బుధవారం రాత్రి జరగగా, దాడికి పాల్పడిన వారిలో ఐదుగురిని మీర్‌పేట్ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. మీర్‌పేట్‌లోని లెనిన్‌నగర్‌లో నివసించే బి.వెంకట్ నటుడు పవన్‌కల్యాణ్ ఇంటి వద్ద సెక్యూరిటీ గార్డు. ఆయన ఇంటికి ఎదురుగా నివసించే రఘు కుటుంబంతో కొంత కాలంగా వ్యక్తిగత కారణాలతో వివాదం కొనసాగుతోంది. ఈ క్రమంలో బుధవారం ఉదయం ఇరు కుటుంబాల మధ్య వివాదం జరగగా వెంకట్ మరో ఇద్దరితో కలిసి రఘుపై దాడి చేశారు. దాంతో రఘు బుధవారం రాత్రి తన బంధువులు, స్నేహితులతో కలిసి వెంకట్ ఇంటికి వచ్చి రాళ్లు, కర్రలతో ఇంటిపై దాడి చేశాడు. ఇంటి ముందు పార్కు చేసిన ద్విచక్ర వాహనాన్ని, ఇంటి కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. ఈ మేరకు బాధితుడు వెంకట్ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఎస్‌ఐ సుధాకర్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. దాడికి పాల్పడిన వారిలో రఘు, ఆయన భార్య సరితతో పాటు మరో ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు.

వకాలత్‌పై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

కవాడిగూడ, మే 16(ఆంధ్రజ్యోతి): వకాలత్ ఇక వినియోగ సేవ కాదని, న్యాయవాద వృత్తి వినియోగదారుల చట్టం పరిధిలోకి రాదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పడం హర్షణీయమని తెలంగాణ న్యాయవాదుల జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం కవాడిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్లయింట్-లాయర్ సేవ ఒక ఒప్పందం లాంటిదని, అది వ్యక్తిగత సేవ మాత్రమేనని అన్నారు. అందువల్ల న్యాయవాదులు అందించే సేవలకు వినియోగదారుల పరిరక్షణ చట్టం వర్తించదని అందువల్ల ఈ వృత్తి సేవ వినియోగ సేవల పరిధిలోకి రాదంటూ సుప్రీంకోర్టు తేల్చిచెప్పడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. వైద్య సేవలు కూడా ఈ చట్టం పరిధి నుంచి తొలగించాలనే పిటిషన్ ఒకటి సుప్రీంకోర్టు విచారణలో ఉందని ఆయన పేర్కొన్నారు.

22న చిత్రలేఖనం పోటీలు

హైదరాబాద్ సిటీ, మే 16 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఈ నెల 22న ఉదయం 10 గంటలకు చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు పర్యావరణ, సామాజిక శాస్త్రవేత్త ప్రసన్నకుమార్ తెలిపారు. జూనియర్, సబ్ జూనియర్, సీనియర్ విభాగాల్లో సనత్‌నగర్‌లోని టీఎస్ పీసీబీ కార్యాలయంలో పోటీలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న పాఠశాలల విద్యార్థులు నేరుగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో పేరు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

భర్తను చంపి గుండెపోటుగా చిత్రీకరించిన భార్య

- నలుగురు నిందితుల రిమాండ్

యూసుఫ్‌గూడ, మే 16(ఆంధ్రజ్యోతి): భర్తను చంపి గుండెపోటుగా చిత్రీకరించిన సంఘటన వాస్తవాలు ఆలస్యంగా వెలుగులోకి ఇచ్చాయి. మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటనపై పోలీసులు తెలిపిన వివరాల మేరకు... ఎల్లారెడ్డిగూడలో శ్రీలక్ష్మి, విజయ్‌కుమార్ దంపతులు నివాసం ఉంటున్నారు. శ్రీలక్ష్మి మరో వ్యక్తితో చనువుగా ఉండడం గమనించిన విజయ్‌కుమార్ ఆమెను మందలించాడు. ఈవిషయంలో తరచుగా బార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండేవి. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 1వతేదీ శ్రీలక్ష్మి తనకు తెలిసిన పటోళ్ల రాజేశ్వర్‌రెడ్డి, రాజేష్, బాబస్ అలియాస్ మహమద్ మైతాబ్‌లతో కలిసి పథకం ప్రకారం విజయ్‌కుమార్‌పై దాడి చేశారు. అతడిని తీవ్రగా కొట్టడంతో మృతి చెందా డు. అనంతరం మృతదేహాన్ని బాత్‌రూమ్‌లో పడేశారు. చుట్టుపక్కల వారికి బంధువులకు తన భర్త గుండెపోటుతో మృతి చెందాడని నమ్మించి దహన సంస్కారాలు కూడా పూర్తి చేసింది. అంతా ప్రశాంతంగా ముగిసి పోయింది. అయితే ఆ నాటి నుంచి రాజేశ్వర్‌రెడ్డికి నిద్ర పట్టడం లేదు. పోలీసులకు చెబితే కొడతారని భయపడి వికారాబాద్ పారిపోయాడు. అనంతరం మళ్లీ నగరానికి వచ్చి ఖైరతాబాద్ తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న అనిల్‌కుమార్‌కు శ్రీలక్ష్మి మరో ముగ్గురం కలిసి విజయ్‌కుమార్‌ను హత్య చేశామని చెప్పాడు. అతడి స్టేట్‌మెంట్ తీసుకున్న అనిల్‌కుమార్ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

రోడ్డుపై మద్యం తాగొద్దన్నందుకు వ్యక్తిపై దాడి

బర్కత్‌పుర, మే 16(ఆంధ్రజ్యోతి): రోడ్డుపై మద్యం తాగొద్దన్నందుకు నలుగురు వ్యక్తులు ఓ ప్రైవేట్ ఉద్యోగిపై దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటన కాచిగూడ పీఎస్ పరిధిలో జరిగింది. ఎస్‌ఐ నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... నెహ్రూనగర్‌లో నివాసముంటున్న ఏ. శ్రీకాంత్‌గౌడ్(33) ప్రైవేట్ ఉద్యోగి. బుధవారం రాత్రి నెహ్రూనగర్ వెస్ట్రన్ బేకరీ నుంచి ఇంటికి వెళ్తుండగా రోడ్డుపై నలుగురు వ్యక్తులు కూర్చొని మద్యం తాగుతున్నారు. రోడ్డుపై కూర్చుని ఎందుకు మద్యం తాగుతున్నారంటూ శ్రీకాంత్‌గౌడ్ వారిని మందలించడంతో కోపంతో నలుగురు దాడికి పాల్పడ్డారు. శ్రీకాంత్‌గౌడ్‌పై జరిగిన దాడిలో ఆయన కంటి వద్ద తీవ్ర గాయమైంది. దాడికి పాల్పడిన బాలాజీ, మాధవ్, కార్తీక్, నిఖిలేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నరేష్‌కుమార్ తెలిపారు. శ్రీకాంత్‌గౌడ్‌ను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించామని ఆయన తెలిపారు.

రైల్లో నుంచి జారిపడి మేస్త్రీ మృతి

బర్కత్‌పుర, మే 16(ఆంధ్రజ్యోతి): రైలు బోగిలో డోర్‌వద్ద నిల్చున్న ఓ మేస్త్రీ ప్రమాదవశాత్తు జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన కాచిగూడ రైల్వే పీఎస్ పరిధిలో జరిగింది. సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... జీడిమెట్లలో నివాసం ఉంటున్న ఎ.రమేష్ (45) మేస్త్రీ. గురువారం షాద్‌నగర్ నుంచి కాచిగూడ రైల్వే స్టేషన్‌కు హంద్రీనివా ఎక్స్‌ప్రెస్ రైలులో వస్తున్నాడు. బుద్వేల్-ఉందానగర్ రైల్వే స్టేషన్ల నడుమ రైలు బోగీలో డోర్ వద్ద ఉన్న రమేష్ ప్రమాదవశాత్తు కిందపడిపోయాడు. ఈప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

ఎమ్మెల్యే రోడ్‌షోలో చెప్పు విసిరిన ఘటనపై మరో కేసు నమోదు

యూసుఫ్‌గూడ, మే 16(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ రోడ్‌షోలో చెప్పు విసిరిన స్థానిక కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్‌పై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 9వ తేది ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ బోరబండ డివిజన్‌లో రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్‌షోలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ వాహనంపై చెప్పు విసిరారు. ఈ సంఘటనలో కేసులు నమోదయ్యాయి. కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ తదితరులపై చర్యలు తీసుకోవాలని బోరబండ పోలీసులతో పాటు నగర కమిషనర్‌కు బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. సంఘటనకు సంబంధించిన సాక్ష్యాలను వీడియోలను పోలీసులకు అందించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విధులకు వెళ్లొచ్చేలోపు భార్య అదృశ్యం

యూసుఫ్‌గూడ: భర్త విధులకు వెళ్లొచ్చేలోపు భార్య కనిపించకుండా పోయింది. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రెహ్మత్‌నగర్ గురుద్వార్ వీధిలో నివసించే పులుసు రామిరెడ్డి చెఫ్. అతడికి 2017లో సుధాతో వివాహమైంది. వీరికి ఒక పాప కూడా ఉంది. సుధా తన మిత్రుడు క్రాంతితో ఇన్‌స్టాగ్రామ్‌లో మాట్లాడుతోంది. ఈ విషయం తెలిసిన రామిరెడ్డి తన అమ్మానాన్నలతో కౌన్సెలింగ్ ఇప్పించాడు. మరోసారి అతడితో మాట్లాడొద్దని చెప్పారు. ఈనెల 14వ తేదీ రామిరెడ్డి యథావిధిగా విధులకు వెళ్లొచ్చే సరికి ఇంటికి తాళం వేసి ఉంది. సీసీ కెమెరాలో చూడగా తన కుమార్తెతో పాటు దుస్తులు తీసుకుని వెళ్లిపోయినట్టు నిర్ధారణ అయింది. ఫోన్ చేసినా స్విచ్ఛాఫ్ వస్తోంది. భర్త మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారును ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు


బేగంపేట ఫ్లైఓవర్‌పై ప్రమాదానికి గురయిన కారు

బేగంపేట, మే 16(ఆంధ్రజ్యోతి): బేగంపేట ఫ్లైఓవర్‌పై ఓ కారును ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టడంతో కారు రోడ్డుకు అడ్డంగా తిరిగింది. దీంతో ట్రాఫిక్ జామ్ అయింది. బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈఘటన వివరాలను ఇన్‌స్పెక్టర్ రామయ్య వెల్లడించారు. గురువారం ఉదయం 8గంటల సమయంలో అమీర్‌పేట నుంచి బేగంపేట వెళ్తున్న కారును వెనుక నుంచి వస్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కారు ఢీ కొట్టడంతో రోడ్డుకు అడ్డంగా తిరిగింది. కారు ముందుభాగం స్వల్పంగా ధ్వంసమై, కారు రోడ్డుకు అడ్డంగా తిరగడంతో ట్రాఫిక్ జామ్ అయింది. వాహనదారులు 100కు డయల్ చేశారు. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు అక్కడికి చేరుకొని ప్రమాదానికి గురైన కారును క్రేన్ ద్వారా తొలగించి, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. కారులో ప్రయాణిస్తున్న వారికి ఎటువంటి గాయాలు కాలేదు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసుదర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య

కుషాయిగూడ, మే 16 (ఆంధ్రజ్యోతి): మానసిక ఆందోళనతో ఓ యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద చర్లపల్లికి చెందిన లక్ష్మీనారాయణ కుమారుడు జి.వెంకట రమణ(20) గత యేడాది ఇంటర్‌లో ఫెయిల్ కావడంతో ఇంట్లోనే ఉంటున్నాడు. గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన గదిలో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు అతడిని వెంటనే స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధృవీకరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

● జీహెచ్‌ఎంసీ అధికారులకు డిప్యూటీ మేయర్ ఆదేశాలు


మాట్లాడుతున్న జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్ రెడ్డి

తార్నాక, మే 16 (ఆంధ్రజ్యోతి): నగరంలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి ఆదేశించారు. గురువారం తార్నాకలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. భారీ వర్షాల కారణంగా నగర ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రధాన రహదారులపై మురుగు నిలిచిపోకుండా, విరిగిపడ్డ చెట్ల కొమ్మలతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు తమతమ ప్రాంతాల్లో పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. నగర ప్రజలు వర్షం కారణంగా ఎటువంటి ఇబ్బందులకు గురైనా వెంటనే జీహెచ్‌ఎంసీ కాల్ సెంటర్‌కి ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు.

సోమాలియా బాలికకు అరుదైన సర్జరీ

● కడుపులో నుంచి 3.770 కిలోల కణితి తొలగింపు



వైద్య బృందంతో సోమాలియా బాలిక

రాంగోపాల్‌పేట్, మే 16(ఆంధ్రజ్యోతి): ఆఫ్రికాలోని సోమాలియా దేశానికి చెందిన 14 ఏళ్ల బాలికకు అరుదైన సర్జరీ చేసిన కిమ్స్ వైద్యులు ఆమె కడుపులోంచి 3.770 కిలోల కణితిని విజయవంతంగా తొలగించారు. సోమాలియాకు చెందిన 14 ఏళ్ల బాలిక తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతుండడం, ఆకలి లేకపోవడంతో ఆమెను తల్లిదండ్రులు ఇటీవల సికింద్రాబాద్‌లోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఆమెకు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి కుడివైపు మూత్రపిండానికి అతుక్కుని అక్కడి నుంచి ఉదర భాగం మొత్తం వ్యాపించి కణితి ఉన్నట్లు గుర్తించారు. యురాలజిస్టు అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో వైద్య బృందం శస్త్రచికిత్సను విజయవంతంగా చేశారు. కణితి మూత్రపిండానికి అతుక్కుని ఉండడం వల్ల కుడివైపు మూత్ర పిండాన్ని కూడా తొలగించినట్లు పిల్లల ల్యాప్రోస్కోపిక్ సర్జన్, యురాలజిస్టు ఎం.యోగనాగేందర్ వివరించారు. బాలికకు ఒకే మూత్ర పిండం ఉన్నప్పటికీ ఆరోగ్యంగా ఉన్నదని ఆయన వివరించారు.


డెంగీపై అవగాహన కల్పిస్తున్న ఎంటమాలజీ విభాగం సిబ్బంది

డెంగీపై అవగాహన కల్పించాలి: డాక్టర్ శంకర్

అడ్డగుట్ట, మే 16 (ఆంధ్రజ్యోతి): డెంగీ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అడ్డగుట్ట ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి సాయి శంకర్ సూచించారు. ప్రపంచ డెంగీ దినోత్సవం సందర్భంగా అడ్డగుట్ట ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంలో సికింద్రాబాద్ జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ విభాగం సిబ్బందితో పాటు ఆస్పత్రి నర్సులు సిబ్బంది ఆశా వర్కర్లు డెంగీపై అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం సీనియర్ నర్సులు, ఆశా వర్కర్లు, జీహెచ్‌ఎంసీ ఎంటమలాజీ విభాగం సూపర్‌వైజర్లు ఇన్‌చార్జిలు సత్య, శ్రీనివాస్, ఎన్.శ్రీనివాస్ పాల్గొన్నారు.


పూండి మాదను ఊరేగిస్తున్న దృశ్యం

ఘనంగా పూండి మాద ఫీస్ట్ వేడుకలు

తిరుమలగిరి మే 16 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి లాల్‌బజార్‌లోని పూండి మాద 12వ వార్షికోత్సవ ఫీస్ట్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. సాయంత్రం లాల్‌బజార్, తిరుమలగిరి పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం పూండి మాద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లాల్‌బజార్ పుర వీధుల్లో మదను ఊరేగించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రవీందర్‌గుప్తా, జార్జ్, క్లైమెంట్, ఆనంద్, దివాకర్, వెంకట్, అరవింద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



దక్షిణ మధ్య రైల్వే జేఈం పేవే డీ సెంట్రలైజేషన్ ఆర్డర్ ఇవ్వడంలో కీలక పాత్ర పోషించిన దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ శంకర్‌రావు, డివిజన్ కార్యదర్శి రవీందర్, ప్రధాన కార్యదర్శి ఉదయ్ భాస్కర్‌ను గురువారం ఎస్సీఆర్ఎంయూ జాతీయ కార్యాలయంలో రైల్వే ఇంజనీరింగ్ కార్మికులు కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూనియన్ అసిస్టెంట్ డివిజనల్ కార్యదర్శి స్వామి, కార్యదర్శి యుగేంధర్‌యాదవ్, రాజేందర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, మే 16 (ఆంధ్రజ్యోతి)

22న టీఎస్ పీసీబీ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు

హైదరాబాద్ సిటీ, మే 16 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఈ నెల 22న ఉదయం 10 గంటలకు చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు పర్యావరణ, సామాజిక శాస్త్రవేత్త ప్రసన్నకుమార్ తెలిపారు. జూనియర్, సబ్ జూనియర్, సీనియర్ విభాగాల్లో సనత్‌నగర్‌లోని టీఎస్ పీసీబీ కార్యాలయంలో పోటీలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న పాఠశాలల విద్యార్థులు నేరుగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో పేరు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.


రేతిఫైల్ బస్‌స్టేషన్ వద్ద జలమయమైన రోడ్డు


బోయినపల్లిలోని రామన్నకుంట చెరువు నుంచి వర్షపునీరు సాఫీగా దిగువ ప్రాంతానికి వెళ్లే ఏర్పాటు చేస్తున్న కంటోన్మెంట్ సిబ్బంది


అమీర్‌పేటలో రిలయన్స్ స్మార్ట్ 60 ఫీట్ల రోడ్‌పై చేరిన వర్షపు నీరు

గంట పాటు భారీ వర్షం

● సికింద్రాబాద్‌లో రోడ్లన్నీ జలమయం ● ఎక్కడికక్కడే నిలిచిపోయిన జనం



బల్కంపేట ప్రధాన రహదారి మహిఫిల్ రెస్టారెంట్ ముందు నిలిచిన నీరు, స్తంభించిన ట్రాఫిక్

సికింద్రాబాద్/రెజిమెంటల్‌బజార్, మే 16(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌లో గురువారం సాయంత్రం వర్షం దంచికొట్టింది. గంట పాటు ఏకధాటిగా వర్షం కురవడంతో జనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయారు. రోడ్లన్నీ జలమయమయ్యాయి. సికింద్రాబాద్‌లోని బౌద్ధనగర్, సీతాఫల్‌మండి, చిలకలగూడ, మెట్టుగూడ, రెజిమెంటల్‌బజార్, పాలికాబజార్, మోండా మార్కెట్, నల్లగుట్ట, రాంగోపాల్‌పేట్, రాణిగంజ్, కంటోన్మెంట్‌లోని మారేడుపల్లి, కార్ఖాన, రసూల్‌పురా, అన్నానగర్, బోయినపల్లి, తిరుమలగిరి, బొల్లారం, లాల్‌బజార్ తదితర ప్రాంతాల్లోని కాలనీలు, బస్తీల్లోని అంతర్గత రోడ్లలో వర్షపునీరు నిలిచిపోవడంతో ప్రజలు చాలాసేపటి వరకు ఇళ్లు, దుకాణాలకే పరిమితం కావలసి వచ్చింది. కాగా, వర్షం కారణంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ రోడ్డులోని దుకాణాలన్నీ కొనుగోలుదారులు లేక వెలవెలబోయాయి. వర్షం కొద్దిగా తగ్గుముఖం పట్టడంతో జనాలు ఇంటి బాట పట్టడం కనిపించింది.

అమీర్‌పేటలో స్తంభించిన ట్రాఫిక్

అమీర్‌పేట, మే 16(ఆంధ్రజ్యోతి): అమీర్‌పేటలో గురువారం మధ్యాహ్నం గంటపాటు కురిసిన భారీ వర్షానికి ప్రధాన రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో మైత్రివనం సత్యం టాకీస్ చౌరస్తా, ఎల్లమ్మ ఆలయం, 60 ఫీట్ రోడ్డు, రిలయన్స్ స్మార్ట్, మహిఫిల్ రెస్టారెంట్, బల్కంపేట పెట్రోల్ బంక్, బేగంపేట బైపాస్ రోడ్డు తదితర ప్రాంతాల్లో భారీగా వర్షం నీరు చేరడంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. మధ్యాహ్నం 3:25 నిమిషాలకు ఉరుములు మెరుపులతో ప్రారంభమైన వర్షం కొద్ది సేపటికే కుండపోతగా కురవడంతో జనజీవనం అతలాకుతలమైంది. కేవలం గంటపాటు కురిసిన వర్షానికి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో డివిజన్ వాసులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఈఎస్ఐ క్వాటర్స్ వేంకటేశ్వర ఆలయం నుంచి బీకేగూడ వార్డు కార్యాలయం మీదుగా ఎల్లమ్మ ఆలయం పరిసరాల్లోకి చేరిన భారీ వరద నీటితో చిరు వ్యాపారులు తమ షాపులను మూసివేశారు. సనత్‌నగర్ కేఎల్ఎన్‌వై పార్క్ నుంచి జైభారతీ పాఠశాల మీదుగా 60 ఫీట్ రోడ్డు నుంచి వచ్చిన వర్షం నీటితో బల్కంపేట రిలయన్స్ స్మార్ట్, పెట్రోల్ బంక్ ప్రధాన రహదారిలో మోకాలు లోతు నీరు నిల్చిపోయి కార్లు, ద్విచక్ర వాహనాలు నీట మునిగాయి. దీంతో సుమారు అరగంటకుపైగా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కుండపోతగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఎస్ఆర్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు వాహనదారులను నిదానంగా పంపించారు. బల్కంపేట నుంచి బేగంపేట, బేగంపేట నుంచి బల్కంపేటకు వచ్చే బైపాస్ రహదారి ఆర్‌ఓఆర్ బ్రిడ్జిల కింద నీరు భారీగా చేరడంతో అరగంట పాటు ట్రాఫిక్ పోలీసులు రాకపోకలను నిలిపివేశారు. అమీర్‌పేట మైత్రీవనం ముందున్నమెట్రో పిల్లర్లు, ప్రధాన రహదారిపై నీరు నిలవడంతో ఎర్రగడ్డ వైపు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.


తవ్వి వదిలేయడంలో ప్రమాదకరంగా మారిన సీసీ రోడ్డు

రోడ్లను తవ్వారు.. మరమ్మతులు మరిచారు

● అధ్వానంగా మారిన అంతర్గత రోడ్లతో ప్రమాదాలు
● పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

మారేడుపల్లి, మే 16 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని నాలుగోవార్డులో అంతర్గత రోడ్లన్నీ అధ్వానంగా మారాయి. పికెట్, రంగానగర్, కృపా అపార్ట్‌మెంట్స్, వన్ బ్లాక్. వన్ సెక్షన్, పరిసర ప్రాంతాల్లో శ్రీనల్లపోచమ్మ ఆలయం, మహంకాళి ఆలయం, పికెట్ కేంద్రీయ ప్రాథమిక పాఠశాల పరిసర ప్రాంతాల్లోనూ డ్రైనేజ్ వ్యవస్థను ఆధునీకీకరించినందున తవ్వకాలు జరిపి కొత్త పైపులైన్లను వేశారు. పనులు పూర్తయి సంవత్సరం గడుస్తున్నా మరమ్మతు పనులు పూర్తి చేయకపోవడంతో అంతర్గత రోడ్లు ప్రమాదకరంగా మారాయి. గుంతలమయంగా మారడంతో పాటూ కోతకుగురైన రోడ్లపై ప్రయాణం కొనసాగించే వాహనదారులు, పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పనులు పూర్తయిన వెంటనే మరమ్మత్తులు కొనసాగించవలసిన బోర్డు అధికారులు నిర్లక్ష్యం వహించడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



కంటోన్మెంట్ బోర్డు నాల్గో వార్డు పరిధిలో అధ్వానంగా మారిన అంతర్గత రోడ్లు

రోడ్లకు మరమ్మతులు వెంటనే చేపట్టాలి



కంటోన్మెంట్ బోర్డు నాలుగో వార్డు పరిధిలో డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి బస్తీ కాలనీలో నూతన పైపులైన్లను వేశారు. పైపులైన్ పనులు పూరైనా రోడ్డు మరమ్మతులు చేపట్టకపోవడంతో రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు.

- జెట్టి ఉమేశ్వరరావు, శ్రీభూలక్ష్మీ అమ్మ ఆలయ కమిటీ చైర్మన్

దెబ్బతిన్న రోడ్లపై నడవాలంటే...



దెబ్బతిన్న అంతర్గత రోడ్లపై స్థానికులు నడవలేని పరిస్థితి. పైప్ లైన్ పనులు పూరై సంవత్సరమైనా మరమ్మతులు చేపట్టకపోవడం ఏమిటి. డ్రైనేజీ ఆధునికీకరణ పనులకు వర్క్ ఆర్డర్ ఇచ్చిన సమయంలోనే మరమ్మతు పనులను చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోకపోవడం కారణంగానే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

- రమేష్, ఆకుల నారాయణ కాలనీ

మరమ్మతు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం

కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో బోర్డు అనుమతులు తీసుకొని మరమ్మతు పనులు వెంటనే చేపట్టేలా చర్యలు చేపడుతాం. ఎలక్షన్ కోడ్ రావడం వల్ల కొంత మేర జాప్యం జరిగింది.

- దినేష్, కంటోన్మెంట్ బోర్డు ఇంజనీర్

బాయ్స్ స్పోర్ట్స్ కంపెనీలో అడ్మిషన్లు

● జూన్ 10 నుంచి 15 వరకు ర్యాలీ

అల్వాల్, మే 16 (ఆంధ్రజ్యోతి): బాయ్స్ స్పోర్ట్స్ కంపెనీ(బీఎస్‌సీ) మద్రాస్ రెజిమెంటల్ సెంటర్ స్పోర్ట్స్ అథ్లెటిక్స్ కేడెట్స్‌ను చేర్చుకునేందుకు జూన్ 10 నుంచి 15వ తేదీ వరకు మద్రాస్ రెజిమెంటల్ సెంటర్ వెల్లింగ్‌టన్(నీలగిరి)లో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు రక్షణశాఖ పౌరసంబంధాల అధికారి శివహరినాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్‌సీ అనేది స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఆర్మీ మధ్య జాయింట్ వెంచర్. భవిష్యత్‌లో నిర్వహించే అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పతకాలను గెలుచుకోవడానికి ర్యాలీలో ఎంపిక చేసిన కేడెట్స్‌ను తీర్చిదిద్దుతారు. క్రీడా విభాగంలో సెలక్షన్ ట్రయల్స్ ఫిజికల్ అండ్ టెక్నికల్ స్కిల్స్ టెస్ట్‌లను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కోచ్‌లు, బోర్డ్ ఆఫ్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. దరఖాస్తుదారుడి వయస్సు 8 నుంచి 14 సంవత్సరాల మధ్య ఉండాలి. (2010 జూన్ 9 నుంచి 2016 జూన్ 10)లోపు జన్మించిన వారై ఉండాలి. కనీసం 2వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ఎంపిక సమయంలో మెడికల్ ఆఫీసర్, స్పోర్ట్స్ మెడిసిన్ సెంటర్ ద్వారా మెడికల్ ఫిట్‌నెస్‌ను నిర్ధారిస్తారు. శరీరంలో ఏ భాగంలోనైనా శాశ్వత టాటూ ఉన్న అభ్యర్థులు ర్యాలీలో పాల్గొనడానికి అనర్హులు. అర్హత గల అభ్యర్థులు ది బ్లాక్ బ్రిడ్జ్, ది మద్రాస్ రెజిమెంటల్ సెంటర్, వెల్లింగ్‌టన్(నీలగిరి)లో 2024 జూన్ 10న ఉదయం 7 నుంచి 12 గంటల వరకు రిపోర్ట్ చేయవచ్చు. మరిన్ని వివరాల కోసం 8848545629, 9790808233లో సంప్రదించవచ్చు.

ఆర్టీసీక్రాస్‌రోడ్‌లో సినిమా థియేటర్లు ఓపెన్

చిక్కడపల్లి, మే 16 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీక్రాస్‌రోడ్‌లో సినిమా థియేటర్లు తెరిచే ఉంటాయని, ఏదో ఒక సినిమా నడిపిస్తామని తెలంగాణ ఫిలిం ఎగ్జిబిటర్ల సంఘం సభ్యుడు బాల్‌గోవింద్‌రాజ్ తెలిపారు. సినిమాలు రాకపోవడం వల్ల సింగిల్ స్క్రీన్ థియేటర్లు కొన్ని రోజులు మూతపడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. కొత్త సినిమాలు వస్తే మళ్లీ తెరుస్తారని బాల్‌గోవింద్ రాజ్ తెలిపారు.

పారిపోయిన పిల్లలు తల్లిదండ్రుల చెంతకు



ఇంటి నుంచి పారిపోయి వచ్చిన 12 ఏళ్ల బాలుడిని సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాం నంబరు 1లో సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ ఎస్సై వెంకట్‌రెడ్డి, మహిళా కానిస్టేబుల్ జ్యోతి అదుపులోకి తీసుకున్నారు. బాలుడి తల్లిదండ్రులను ఆర్పీఎఫ్‌స్టేషన్‌కు రప్పించి ఐడీ డాక్యుమెంట్లు తీసుకున్న ఆర్పీఎఫ్ పోలీసులు వారికి బాలుడిని అప్పగించారు.



● ఇంటి నుంచి పారిపోయి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వచ్చిన 17 ఏళ్ల బాలికను సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ ఎస్సై వెంకట్‌రెడ్డి, మహిళా కానిస్టేబుల్‌జ్యోతి అదుపులోకి తీసుకున్నారు. ఆర్పీఎఫ్ పోలీసులు తల్లిదండ్రులను పిలిపించి వారికి బాలికను అప్పగించారు

- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ (ఆంధ్రజ్యోతి)


బేగంపేట ఫ్లైఓవర్‌పై ప్రమాదానికి గురయిన కారు

కారును ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు

బేగంపేట, మే 16(ఆంధ్రజ్యోతి): బేగంపేట ఫ్లైఓవర్‌పై ఓ కారు ప్రమాదానికి గురై రోడ్డుకు అడ్డంగా తిరగడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటన వివరాలను ఇన్‌స్పెక్టర్ రామయ్య వెల్లడించారు. గురువారం ఉదయం 8గంటల సమయంలో అమీర్‌పేట నుంచి బేగంపేట వెళ్తున్న కారును వెనుక నుంచి వస్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టడంతో కారు రోడ్డుకు అడ్డంగా తిరిగింది. దీంతో కారు ముందుభాగం స్వల్పంగా ధ్వంసమైంది. కారు రోడ్డుకు అడ్డంగా తిరగడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. సమస్యను గుర్తించిన వాహనదారులు 100 నంబరుకు డయల్ చేశారు. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు అక్కడికి చేరుకొని ప్రమాదానికి గురైన కారును క్రేన్ ద్వారా తొలగించి, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. కారులో ప్రయాణిస్తున్న వారికి ఎటువంటి గాయాలు కాలేదు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఇద్దరు సెల్‌ఫోన్ స్నాచర్ల అరెస్ట్

● 10గంటల్లోనే కేసును ఛేదించిన తుకారాంగేట్ పోలీసులు


విగ్నేష్


క్రాంతి

అడ్డగుట్ట, మే 16 (ఆంధ్రజ్యోతి): సెల్‌ఫోన్ స్నాచింగ్‌కు పాల్పడిన ఇద్దరు నిందితులను తుకారాంగేట్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మరో బాలుడిని జువెనైల్ హోంకు తరలించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అంబటి అంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ మారేడుపల్లి సెయింట్ జాన్స్ చర్చి సమీపంలో గురువారం ఉదయం ఓ వ్యక్తి బస్సు కోసం నిలబడి ఉండగా అతడి సెల్‌ఫోన్‌ను నంబరు ప్లేట్‌లేని యాక్టీవా బైకుపై వచ్చిన ముగ్గురు దుండగులు అపహరించుకుపోయారు. వెంటనే బాధితుడు తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితులుగా అడ్డగుట్ట శాస్త్రినగర్‌కు చెందిన నక్కల విగ్నేష్(21), క్రాంతి(21) మరో బాలుడి(17)ని గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో సెల్‌ఫోన్‌ను తామే అపహరించినట్లు వారు అంగీకరించారు. నిందితులు ఇద్దరిని అరెస్టు చేసి జైలుకు తరలించగా బాలుడిని జువెనైల్ హోంకు తరలించామని సీఐ తెలిపారు. 10గంటల వ్యవధిలో కేసును ఛేదించిన తుకారాంగేట్ క్రైమ్ కానిస్టేబుళ్లు రాకేశ్, నరేష్, సాయికుమార్, అశోక్‌ను సీఐ అభినందించారు.

రోడ్డుపై మద్యం తాగొద్దన్నందుకు వ్యక్తిపై దాడి

బర్కత్‌పుర, మే 16 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై మద్యం తాగొద్దన్నందుకు నలుగురు వ్యక్తులు ఓ ప్రైవేట్ ఉద్యోగిపై దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటన కాచిగూడ పీఎస్ పరిధిలో జరిగింది. ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... నెహ్రూనగర్‌లో నివాసముంటున్న ఏ.శ్రీకాంత్‌గౌడ్(33) ప్రైవేట్ ఉద్యోగి. బుధవారం రాత్రి నెహ్రూనగర్ వెస్ట్రన్ బేకరీ నుంచి ఇంటికి వెళ్తుండగా రోడ్డుపై నలుగురు వ్యక్తులు కూర్చొని మద్యం తాగుతున్నారు. రోడ్డుపై కూర్చుని ఎందుకు మద్యం తాగుతున్నారంటూ శ్రీకాంత్‌గౌడ్ వారిని మందలించడంతో కోపంతో నలుగురు దాడికి పాల్పడ్డారు. శ్రీకాంత్ గౌడ్‌పై జరిగిన దాడిలో ఆయన కంటి వద్ద తీవ్ర గాయమైంది. దాడికి పాల్పడిన బాలాజీ, మాధవ్, కార్తీక్, నిఖిలేష్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపారు. శ్రీకాంత్‌గౌడ్‌ను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించామని ఆయన తెలిపారు.